కథానిక:

# జీతం వచ్చింది!

శ్రీ వాలిచర్ల కృష్ణమూర్తి

ఉదయం ఏడు గంటలయింది. రామయ్యమాస్టారు స్నానంచేసి లోనికొచ్చారు. ఉతికిన వంచె చొక్కా అందించింది శారద. విదిలించి మడతలు విప్పారు, అక్కడక్కడ సీతా మరకలు.

"తః బట్టలు రెండైనా సబ్బుతో ఉతికితే బాగుండేది.' గొణిగాడు మాస్టారు. సబ్బులిళ్ళ అయిపోయి అదు రోజులైంది అది మాస్టారికేం తెలుసు మనఃలో అనుకుంది శారద

పంట కట్టుకున్నాడు. చొక్కా చేతబట్టుకొని అటువిటు త్రిప్పాడు. గూడలపై పట్టిన చిరుగులు నోరు తెరచుకొని హాహాలు మాస్టారివంక.

"శారదా"

వంటగదిలో కెళ్ళిన శారదను పిలిచాడు. శారద చేతులు తుడుచుకుంటూ వచ్చింది గుమ్మంలోనే నిలబడి తలత్తి మాస్టారివంక చూచింది, తెల్లగా పాలిపోయిన మొగంలో ఉత్సాహంలేని నల్లని కళ్ళు.

"ఏమిటండీ?"

"తః చొక్కా చిరిగింది."

"అవునండీ, బట్టలందరికీ చిరిగాయి."

తః మాటలంటూ మాస్టారి చేతిలో చొక్కా నందుకుంది, అలమరలోని సూదీ, దారం తీసికుంది. చిరుగులు రెండూ కూర్చువేసింది. చొక్కాను భర్తకందించింది. తిరిగి వంటగదిలోకి వెళుతున్న శారద వంక చూచాడు మాస్టారు, దిగిపోయిన రెండు పాత చీరె ముక్కలు. జతచేసి కుట్టిన "పాచీరె" కట్టుకున్నది శారద, అవికూడా గట్టిగాలేవు. అక్కడక్కడ చిరిగికంటలు పడ్డవి, ఆకంటల గుండా శారద శరీరం తననుచూసి వెక్కిరిసుంది.

కడుపు నిండా తిండిపెట్ట లేకుంటేమానె, కనీసం మానం కాపాడుకునేందుకు వంటినిండా బట్టనైనా యివ్వలేని తన దుస్థితి తలచుకుంటూ చొక్కా తొడుక్కున్నాడు మాస్టారు విరిచిన చొక్కానున్న గుండీలు, తలమీది వంటికున్న చొక్కాను తగిలించుకున్నాడు ఇంతలో గ్లాసులో కాఫీతెచ్చి అందించింది శారద, వంటదారలేని కాఫీ, పెల్లంకూడా కలవలేదు, కటిక చేదుగాఉంది. కళ్ళు మూసుకు ఒక్క గుక్కలో తాగేడు మాస్టారు.

గణగణమంటూ రెండోగంట మ్రోగింది. బడికి టయం అయింది. అంగలు సంగలేసుకుంటు ఆదుగుపెడాడు . ఏమిటో మరచిపోయాడు. తళీపని అగాడు, ఏమిటి చెప్మా! అ.. సైపంద.

శారదా! అక్కడే నిలబడి పిలిచాడు పీఠి గుమ్మంలోనొచ్చి నిలిచింది శారద.

"పై వంచె యిలా యివ్వు, తర్వగా పోవాలి, రెండోగంట కొట్టాడు" అన్నాడు తొందర పెడుతూ.

అమ్మాయి ఓణీగా చుట్టుకొచ్చింది. జట్టుపైగా చెప్పింది శారద, చేపేదిచేత తల గోక్కుటూ బయలుదేరాడు మాస్టారు.

"లలిత వస్తానేళ్ళ పిల్ల. దాని యీడు వాళ్ళంతా మంచి మంచి "ఓణీలు" చుట్టుకుంటున్నారు. ముళ్ళుటగా రెండు ఓణీలు కొనిబెట్టాడుమంటే తన చేతకాదుంటలేదు. చిన్న పిల్ల బిడ్డ తకూ చెరొక గౌను తప్ప మరింకేవీలేవు. అవైనా చిరిగినవి, వా బిడ్డకికి చెరొక లంగా, చొక్కా కుట్టిద్దామంటే వీటు చిక్కటంలేదు అంటే డబ్బు మిగలటంలేదు. ఛీ ఛీ.. ఏమిటో పాడు సంసారం..."

అల్లా ఆలోచిసుకుంటూ స్కూల్లోకి ప్రవేశించాడు." టీచర్సు రిజిస్టరులో సంతకం పెట్టి వెళ్లి తన క్లాసులో కూర్చున్నాడు ఎదుటగా నలభై మంది విద్యార్థులు ఒక్కరొక్కర్నే పరీక్షగా చూచాడు. ప్రెసిడెంటుగా రమ్మయి, రాయుడుగా రబ్బాయి. యింకా ఒకరిద్దరి పిల్లలు చక్కని బరిదైన బట్టలు దరిచి పీటుగా కూర్చున్నారు. మిగతాపిల్లలు దరిచిన బట్టలు వారివారి దరిద్రాన్ని చెప్పుకోవడానికి యింతమంది దరిద్రనారాయణులలో తనొకడు.

గణగణమంటూ యింటిగంట కొట్టాడు. పిల్లలంతా ఎవరిండ్లకు వాళ్ళు వెళ్ళారు. రామయ్య మాస్టారు. కుర్చీకి ఆంటుకపోయి కూర్చున్నారు, అంతు తెలియని అలోచనా సముద్రంలో యీదు లాడుతున్నాడు తన ఆర్థిక దుస్థితి ఎలాపోతుందో? ఎప్పటికి పోతుందో అంతు చిక్కటంలేదు.

"హెడ్మాస్టారు పిలుస్తుంటారు బాబూ" అని న్యూడు జవానువచ్చి పిలిచాడు కట్టుకున్న వంచెలో చెమట పట్టిన ముఖాన్ని ఒక్కసారి తుడుచుకున్నాడు. కుర్చీనుండి లేచి కాళ్ళీడ్చుకుంటూ హెడ్మాస్టారివద్దకెళ్ళాడు

"కూర్చోండి మాస్టారూ" అన్నాడు హెడ్మాస్టరు. పేటులో కెదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు రామయ్యమాస్టారు.

రమస్కారం సారీ" అంటూ దిగాడు పోస్టుమాన్.

"కూర్చో బసవయ్యా; సరస్వతీ ప్రసన్నమేనా . లక్ష్మీప్రసన్నం ఏమైనా ఉందా?" అన్నాడు హెడ్మాస్టరు నవ్వుతూ

"అవునుసార్ అదీ ఉంది" అంటూ మణియార్డరు పారంతీసి హెడ్మాస్టరు చేతికిచ్చాడు బసవయ్య

హెడ్మాస్టరు మణియార్డరు పారంతీసి చూస్తూ "జీతాలొచ్చాయండీ రామయ్యగారూ." అన్నాడు.

"హమ్మయ్య"! రామయ్య మాస్టారిప్రాణం కాస్తంత శేయకుండి.

నూట ఎనుబది రూపాయలకు నోట్లులెక్కపెట్టి హెడ్మాస్టారి చేతిలో పెట్టాడు పోస్టుమాన్ బసవయ్య హెడ్మాస్టారు నోట్లు లెక్కపెట్టి సరిచూచుకున్నారు.

పోస్టుమాన్ మరిరెండు కవర్లు టేబిల్‌పై పెట్టి తపాలా సంచి తుడానవేసికొని నిలబడ్డాడు. హెడ్మాస్టారు ఒక్క రూపాయినోటు తీసి బసవయ్య చేతిలో పెట్టాడు, ఒక్క నమస్కార బాణం విసిరి బసవయ్య బయట పడ్డాడు.

అసలు రామయ్య మాస్టారికి జీతం, ప్లస్ కరువు భత్యం కలిసి మొత్తం వంద రూపాయలు, ప్రాపిడెంటుపండు కాలుకు ప్రతి నెలా మినహాయింపు ఎది రూపాయలు, పోను చేతికి వచ్చే నెట్‌ఎమౌంటు తొంభై రూపాయలు అందులో క్యూమిలేటివ్ డిపాజిట్ - నిర్బంధపొదుపు-నెలకు ఐదు రూపాయలు మినహాయింపు.

క్రిందటి నెలలో రామయ్య మాస్టారికి యింక్రిమెంటు మంజూరైంది. అందుకు బ్లాక్ ఆఫీసు గుమాస్తాకు యిచ్చిన లంచం - కాదు హమూలు - ఐదు రూపాయలూ, యిప్పుడు పోస్టుమాన్ బసవయ్య కిచ్చిన రూపాయితో తన వాటా అర్థ రూపాయి పోను, తన చేతికొచ్చిన జీతం డబ్బులు అక్షరాల డెబ్బది నాలుగు రూపాయల యాభై నయాపైసలు.

వచ్చిన డబ్బుతీసుకొని రామయ్య మాస్టారు టేబుల్లో పెట్టుకున్నాడు. ఎక్కిపెన్సుపారంలో సంతకం పెట్టారు ఇంతలో తుకిసడ్డాడు బ్లాకాఫీసు జవాసు సైకిలుపైన, తమల్లు కాబుటూ వచ్చిన అతని వాలకంచూస్తే ఏదో కొంప లంటుకున్నట్లేననుకున్నారు ఉపాధ్యాయులు.

పైకిలు బైటనిలబెట్టి "సలాం మహాబాత్" అంటూ లోపలొచ్చాడు.

ఏమిటి మీరాసాహెబూ, ఏమిటి యిట్లా గొచ్చావ్?" అని ప్రశ్నించాడు హెడ్మాస్టారు

'మన సమితి ప్రెసిడెంటుగారు నాటకం వేస్తున్నారా" నవ్వు నాపుకుంటూ ప్రశ్నించాడా హెడ్మాస్టారు.

"అదికాదు మహరాజ్ నాటకం యేయిస్తుండార్, అంతా వినిమా యాక్టర్లు ఉండార్, మంచినాటకం. దానిపేరు ఉంది మూవార్ అది లేదండయా అడిచింతామణి' ఊపిరాడకుండా చెప్పాడు మీరాసాహెబ్.

"అయితే ఆ నాటకానికి మమ్మల్ని ఆహ్వానించారా ఏమిటి? అసలు విషయం చెప్పయ్యా సాయిబూ' అన్నాడు రామయ్య మాస్టారు విసుగ్గా.

"అవును మహరాజ్ ఆహ్వానం పంపిచ్చినార్, యిదోండి టికెట్లు మాస్టర్ ఒకటికి రెండు టికెట్లు టికెట్ ఒకటికి ఐదురూపాయాలు, డబ్బుయిస్తా జవ్వాలా మేమమోవాలి."

రామయ్య మాస్టారు ఆమాంతం నోరుతెరిచారు "గోరుచుట్టుమీద రోకటిపోటు. అసలే జీతాలు చాలక చస్తుంటే ప్రతి నెలా ఈ ఆన్లీ లేమిటో అర్థంకావటంలేదు, క్రిందటి నెలలో నేవనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు, ఆ క్రిందటి నెలలో టి. వి సీస్ అంతకుముందు నెలలో లాటరీ టిక్కెట్లు యిలా ప్రతినెలా జీతంలో సదో వంకు గుంజేస్తుంటే ఎట్లా దావాలి,' మనసులోనే తిట్టుకుంటూ మదన పడ్డారు మాస్టార్లిద్దరు, "ఏమైనాసరే తప్పదు కొనాల్సిందే నిరాకరిస్తే ఏం కానుందో' ఒకరి మొహాలొకరు చూచుకున్నారు కిం అనుకుంటూ చెరి పదిరూపాయలూ తీసి జవాసు చేతిలో పెట్టారు

రామయ్య మాస్టారు రోడుమీద నడుస్తున్నారు వెనక నుండి ఎవరో పిలిచారు, నిలబడి వెనుదిరిగాడు. పంచాయతీబోర్డు బంట్రోతు జయరావు దగ్గరగా వచ్చాడు.

నమస్కారం మాస్టారు తమర్ని మా ఆఫీసరుగారు పిలవమన్నారు" జయరావు వెంట పంచాయతీబోర్డు ఆఫీసుకు నడిచాడుమాస్టారు. వాకిటికెదురుగా ఆఫీసరుగారు కూర్చున్నారు, మా రావు వెళ్ళి నిలబడ్డారు.

"రమండీ? ఏం కావాలి?" ప్రశ్నించాడు ఆఫీసరు.

"నేను రామయ్య మాస్టారిని, మీరు నన్ను పిలిపించారు ఎందుకో సెలవిస్తారా?'

"అయామ్ సారీ! యిలా కూర్చోండి" మాస్టారు ప్రక్కనున్న కుర్చీలో కూర్చున్నారు. మనసులో మాత్రం ఏం కొంప మునుగుతుందో నని ఆందోళనగా ఉంది.

'చూడండి మాస్టారూ మీరు పెద్దవారు, మాలాంటివారికి గురువులు. యింతకాలంగా మీరు వృత్తినన్ను చెల్లించలేదు, పెంచనేచెల్లిస్తే మర్యాదగా ఉంటుంది' ముఖం చిట్లించి అన్నాడు ఆఫీసరు

మాస్టారికి అభిమానం దెబ్బన్నది, తనకు బిల్లు కరక్టరు డిమాండ్ నోటీసు లిచ్చాడు, రెండు మూడుపాస్టు తిరిగాడు, అయినా తను ప్రొఫెషనల్ టాక్సు కట్టలేదు. కారణం ఏమిటి? వచ్చే జీతం ఏదోవిధంగా హరించుకుపోతూంది. జీతం వచ్చిన మూడు నాలు రోజుల తర్వాత చేతిలో కానీ మిగలటంలేదు, ఎరిస్థితుల ప్రభావం అలాఉంది, తనేం చేస్తాడు.

జేబులో నుండి రెండు రూపాయల నోటు తీసి మాట్లాడకుండా టేబిలు మీద ఉంచాడు లేచి గేటు దాటాడు. అసమర్థతకు సంబంధించిన ఆలోచనలు పుంఖాను పుంఖాలుగా వస్తూవున్నాయి వండగ వదిరోజుల్లో రాసుంది కుటుంబానికి కావలసిన సరకులు చాలా కొనాల్సివుంది. యీ మిగిలిన డబ్బుతో బాకీలు తీర్చాలి. క్రిందటి నెల కాలాకు బాకీలు తీర్చేందుకైనా యీ డబ్బు చాలదు. మరింకా కావలసిన సరకులు కొనేదెక్కడ ఏమైనాసరే బట్టలివ్వనుఅత్యవసరం అయినూరైనా-నూరు అరైనా శారదకు జత చీరెలు, లలితకు రెండు ఓణీలు, చిన్నపిల్లలకు చెరి ఒక్క గౌను కొనివేద్దామనుకొన్నాడు. కొల్లబజాపుతేసి బయలు దేరాడు.

ఆ వీధి మలుపు తిరిగాడు. అక్కడే వుంచ్చాలి ఆదిపీ. కనకయ్య గేటులో నిలబడి ఉన్నాడు మాస్టారిని చూడగానే చిరునవ్వు చిలకరించాడు

"జీతం వచ్చిందా మాస్టారూ?' పిలిచాడు కనకయ్య. మాస్టారికి జవాబు చెప్పక తప్పింది కాదు. ఆబద్ధహామీదుకు అలవాటులేదు "జీతం వచ్చిందంటే బాకీతాలూకు జమకట్టాలి ఏం చెయ్యాలి. బట్టలుకొనేదెట్లా.' ఆలోచనలో పడ్డాడు మాస్టారు.

"ఏం వంతులుగారూ మాట్లాడతేం?"

"వచ్చింది కనకయ్యా" ముక్త సరిగా జవాబిచ్చాడు.

"నాకు ముందుగానే తెలిసిందిలెండి పోస్టుమాన్ బసవయ్య నడిగి తెలిసికొన్నాను"

జాకా పుస్తకం తీసి మాస్టారి చెతికిచ్చాడు కనకయ్య క్రిందటి నెల బకాయి ఐదు రూపాయలు, తః నెలలో దాడింది పదిహేను రూపాయలు, మొత్తం యిరవై రూపాయల బాకీ పట్టు కనబడింది.

మాస్టారు పది రూపాయలు తీసి కనకయ్య కందిచ్చాడు. 'ఇంకేంటుడోయ్ మాస్టారూ! ప్రతి నెలా ఐదు రూపాయలు బకాయి పెడితే నా యాపారం ఎత్తుకోవాలిసొస్తే, యిదంతా నా సొంత సొమ్మేం గాదండీ నేనూ పావలా డబ్బులవారినే. పదవెయ్యండి మిగతా పది రూపాయలు," విదిలించి మాట్లాడాడు కనకయ్య,

ఇదిగో కనకయ్యా నామాట విను .. పట్టి చెప్పబోయాడు మాస్టారు.

'ఏమిటయ్యా వినేదీ? యిట్లాగైతే మా కొట్టో కాకా మానుకో' కళ్ళు పిరిచినట్లు మాట్లాడేడు కనకయ్య. మాస్టారు చేసేది లేక మిగతా పది రూపాయలు తీసిచ్చి తల వంచుకొని బయలుదేరాడు.

"వచ్చిన జీతంలో సగానికి పైగా పట్టుకుంది ఏమి చెయ్యాలి? బట్ట లేలా కొనాలి? బట్టలు కొనకుండా యింటికెలా వెళ్ళాలి? ఎలాగైనా యివ్వాళ బట్టలు కొనకుండా యింటి ముఖం చూడరాదు, అనుకుంటూ నడుస్తున్నాడు ఏవో నల్లని ఆకారం తనను సమీపిస్తూంది. తలెత్తి ఎదుటగా చూచాడు కిరాణా కొట్టు శేషావతారం నిలబడ్డాడు. అతని చేతిలో చిట్టా పుస్తకంవుంది.

"నమస్కారం వంతులుగారూ, మీ ఇంటికే బయలుదేరా, నా బాకీ పైసలుచేస్తే మళ్ళీ మీకు కావలసిన సరుకులు పట్టుకెళ్ళవచ్చు ఏం వంతులుగారూ ఏమంటారు? అవతల నెల్యుటాక్సువాళ్ళు నాగొంతు నొక్కేస్తుండాడు" అన్నాడు అమాంతం తగిలే ముఖంపెట్టి.

"ఏమిటండీ యిది? నడి వీధిలో నిలవేసి బాకీలు వసూలు చేస్తున్నట్లుందే! కాస్త పరువూ, మర్యాదా ఉండద్దూల్లా?' కోపగించుకున్నాడు మాస్టారు.

"క్షమించండి వంతులుగారూ అసలు మీ యింటికే బయలుదేరానన్నాగా. యింతలో మీరే ఎదురైనారు. అయినా మా కొట్టు యిక్కడేగా. పోదాంరండి. కోపపడతారే వంతులుగారూ."

బ్రతిమిలాడుగా అన్నాడు అవతారం.

"యిప్పుడుకాదు, తర్వాత యిస్తాను" తప్పించుదామని దాటిపోవాలనిచూశాడు మాస్టారు. అవతారం వదల్లేదు కాళ్ళకడ్డం పడేట్టున్నాడు. మాస్టారి ఎత్తు పాల్లేదు, యిద్దరూ కలిసి కొట్టు కెళ్ళారు, జాపు పుస్తకం చూసి, "నలభై రూపాయల యాభై నయాపైసలయింది. మాస్టారూ, యివ్వండి," చేతులు దాపారు అవతారం.

"ఇరవై రూపాయలు చెల్లు వెయ్యండి' అన్నాడు వంతులుగారు.

'అమ్మమ్మ! అట్టా అనకూడదండి. నలభై రూపాయలూ యిచ్చి బాకీ పైసలు చెయ్యండి. తర్వాత మళ్ళీ వట్టుకెళ్ళండి నే కాదన్నానా' అన్నాడు అవతారం చేతులు నలుపుకుంటూ.

లాభం లేదని ఇరవై ఐదు రూపాయలు ఇచ్చి చెల్లు వ్రాయించాడు బలవంతంగా. అప్పటికి అవతారం ముసలమ్మలాగా గొణుగుతూనే ఉన్నాడు.

ఇక తనవద్ద మిగిలిపోయిన రూపాయల యాభై నయా పైసలు మాత్రమున్నాయి. ఆ డబ్బుతో ఎన్ని గుడ్డలు కొంటాయి అంతా అయోమయంగాఉంది మాస్టారికి. అప్పటికి పన్నెండు గంటలు దాటింది. ఉదయం త్రాగిన చేదు కాఫీ తప్ప మరే ఆహారంలేదు కడుపులో మండుతూంది. మెల్లగా గుంట పుచ్చుకుని నేదాయ,కళ్ళుతిరిగాయి.ఎదటోలు తమాయించుకున్నాడు ఎలాగోనడిచి రోడ్డు మీదికొచ్చాడు, యింటికి వెళదామనుకున్నాడు' కానీ శారద గుర్తు కొచ్చింది. ఆమె దైన్యస్థితి గుర్తు కొచ్చింది. చింకి పాత గుడ్డలు చుట్టుకుంటూ ఆమె పడే హీనస్థితిని తలచుకొని విచారించాడు మాస్టారు, గుడ్డలు కొనేందుకు డబ్బు చాలదు

ఏంచెయ్యటానికి పాలుపోలేదు, ప్రతి నెలా యిలాగే గడిచిపోతుంది, పండగ వచ్చిరోజుల్లో ఉంది యీ పండగకైనా గుడ్డలు కొందామంటే యిలా వుంది తనపరిస్థితి. తన స్థితి తనకే అసహ్యమేసింది, భార్య కు ఒక్క చీరెబట్ట కొనలేని అసమర్థుణ్ణి ఛీ ఛీ" అనుకున్నాడు దిగ్గరగా, చివరకు ఉన్న డబ్బుతో శారదకైనా వక్క చీరె కొనుక్కొనదామనుకున్నాడు, ప్రక్కనే ఉన్న కిళ్ళీబంకులో ఒక్క సోడా త్రాగి బట్టలషాపుకేసి నడిచాడు.

అలవాటుప్రకారం సుబ్బారావు కొట్టుదాకా నడిచి ఆగాడు మాస్టారు, తటాలున గుర్తు కొచ్చింది ఏడాది క్రిందట తీసికున్న బట్టల లాలూకు, సుబ్బారావుకు తను నడిహేమ రూపాయలు బాకీ పడ్డాడు, ఆ బాకీ యిప్పుడు కట్టమంటే కొంపమునుగుతుంది.

అందుకే తలవంచుకొని కొట్టుదాటి రెండు అడుగులు వేశాడు మాస్టారు.

"వంతులుగారూ తప్పుకొని నెళ్ళటం మీవంటివారికితగదు " మిగతగా సుబ్బారావన్న మాటలు వినపడ్డాయి, మాస్టారికి వెంటనే సడెన్ బ్రేక్ వేసినట్లు ఆగాడు మాస్టారు. కొట్టు లోపలినుండి బయటి కొచ్చారు సుబ్బారావు

"వంతులుగారూ మీ మమ్మల్నే అడుగుతున్నాను, మీరు బట్టలు పట్టుకెళ్ళి ఎన్నాళ్ళయింది పదిహేను రూపాయలు దిగబెట్టారు ఇదిగో రేపు వంపిస్తామన్నారు. సంవత్సరం వాటిందివడువుమర్యాదాఉండద్దూల్లా" గబగబలాడుతూ పదిమంది జారోపోయేజనం పోగైనారు విన్నుతై నిలబడ్డ మాస్టారివంక తిరిగి చూశారు.

మాస్టారికి తల నరికినంత పనైంది, పది మందిలో జరిగిన పరాభవం దహించివేసింది. రోషం ముంచుకొచ్చింది, సహనం దప్పింది. ముఖమంతా కందగడ్డయింది, కళ్ళు ఎరుపెక్కాయి దెబ్బతిన్న పులిలాగయ్యాడు మాస్టారు,

ఇదిగో సుబ్బారావ్ పరువూ మర్యాదా ఉన్నవి మాకు. నీ కున్నది డబ్బు, నీ డబ్బు ఎగ్గొట్టినట్లు మాట్లాడటం దౌర్జన్యంకాదు, యిదిగో నీడబ్బు. వడ్డీతో సహా పుచ్చుకో." జేబు నుండితీసినడబ్బుకొట్లోకివిసిరివేశాడు మాస్టారు, తడబడే కాళ్ళతో యింటిదారి పట్టాడు, ఇదిలో వచ్చిన జీతం మడియలో భాకీ అయింది.

# గ్రంథ సమీక్ష

## పుత్రవతి

మహారాష్ట్ర రచయిత పండిత మహాదేవ శాస్త్రి జోషీ రచించిన కథలలో అతి ముఖ్యమైన కథలను, అనువాదకులు శ్రీ జగన్నాథ ఏర్పి కూర్చి దానికి 'పుత్రవతి' అని పేరు పెట్టారు

ఇవి మామూలు ఆషా - మాషీ కథలు కావు, మనుష్యుల మనస్సులలోదాగిన అంతర్యాలను, కొన్ని కొన్ని సందర్భాలలో సంప్రదాయికంగా ఏర్పడిన విశ్వాసాలవల్ల కలిగే పరిస్థితులను, వారి చింతనలను వెల్లడించే కథలివి

వీటిలో ముఖ్యమైంది 'గోపీ' అనేది.

అపూరికి హరికథలుచెప్పవచ్చిన బ్రాహ్మణ యువకుడు-గోపి ఆదరణను, తనపై క్రమంగా పెంచుకొన్న అభిమానానికి అచ్చెరువొందాడు అంతలో ఆ ఎల్లబూరుకో ప్లేగు వచ్చింది, ఏ బ్రాహ్మణుడూ ఇరినికి జవ యివ్వలేదు. ప్లేగువ్యాధిగ్రస్తుడైన అతనికి గోపి తన యింటిలో చోటుయిచ్చి ఎరిదర్యలు చేసింది తిరా బాగైన తర్వాత బ్రాహ్మణోత్తములను అతని పురాణ వ్యాసంగం, హరికథాగోష్ఠి మాత్రం కావలసికచ్చింది. అందుకని గోపీ యింట్లోవున్నందువల్ల ప్రాయశ్చిత్తంచేసుకోవాలన్నారు. తమ యింట్లో తమ స్వతంత్రులకి కావు యిచ్చేపాటి జ్ఞానంకూడా లేక, తావిచ్చిన గోపిని అలా ప్రాయశ్చిత్తం చేసుకొమ్మనటం ద్వారా కీడవచున్నన్న ఆ బ్రాహ్మణులవల్ల నిరసనగా అతడా పూరినుండి వెళ్ళిపోతాడు రెండు మనస్సులు చాల దగ్గరకు వచ్చాయి కాని కలుసుకోలేకపోయాయి నిజానికి ప్రాయశ్చిత్తం కావలసింది ఆ యువకునికా? ఆ బ్రాహ్మణ సమాజానికా? కథకుడు మనముందు ఆ ప్రశ్నను వుంచాడా అన్నట్లు కథ నడుస్తుంది.

పుత్రవతి" కథలో లేక లేక ఎన్నాళ్లకో "పుత్రవతి" అయిన ఒక గృహిణి ఆ పర్వమయంలో అపరేషన్ జరగవలసివచ్చి, తన కంటే పిల్లవాడే కావాలని కోరుకొన్న ఒక యం నెమరువేసుకొంటూ, అదే చింతతో ఒక గృహిణి మరణిస్తుంది. కథ బాగున్నా పాలు త్రాగే పిల్లవానితో తండ్రి ఈ కథ సంతా చెప్పడం కొంత వాస్తవికంగా లేదు.

అతడు కథ 'కవపీ బికాందేహీ' ఏ పరిస్థితి వల్ల ఈమాట అనకతప్పదంటేతెలుపుతుంది

మహారాష్ట్ర దేశంలో ఇంకా పాత నమ్మకాలు - కలలవల్ల కడుపు కలుగుతుంది అనే బంతటి నమ్మకాలు - ఎలా వ్యాపించియున్నవో "స్వప్నభంగం' తెలియజేస్తుంది.

ఇక అనువాదం గురించి: మాతృకలోని ఉత్కృష్టతను పూర్తిగా తీసుకరాలేకపోయానేమోనని అనువాదకులు అన్నా, పాఠకులు చదువుతున్నప్పుడు అది 'వినయ ప్రకటన"గా భావిస్తాను.

188 పుటలుగల తూపు పుస్తకం వెల రు 2 లు, ప్రతులకు "విశాలాంధ్ర ప్రచురణాలయం. విజయవాడ - 4

## బాత్ ఏక్ రాత్‌కి

రచయిత్రి శ్రీమతి కె. వి. ఎస్ అచ్యుతవల్లి రచించిన బాత్ ఏక్ రాత్‌కి, నిదురలేనని దేవుడా, గస్తవ్యం, నీడబారిన మొక్క, కృష్ణ ఝుందరి, శాంత, నీలి, సంకల్ప వికల్పాలు, అరిటాకు ఇంటిదీపం అనే నది కథానికలుగల సంపుటి బాత్ ఏక్ రాత్‌కి".

ఇదులోని "గస్తవ్యం' అనే కథ నద్యజీవితం గురించింది సాధారణంగా నద్య అంటేనే ఎంత చొకగా చూడబడతారో వారలా కావటానికి వీల్లేన, కాక తప్పని పరిస్థితులను ఈ కథ చక్కగా వివరిస్తుంది.

మిగతా కథలు కూడా హృదయాగాం శ్రీల కష్టసుఖాలు, వారి మనోగతాలను గురించి వివరించేవి

దేశకవితాసుందరి (విజయవాడ-2) వారు ప్రచురించిన ఈ 212 పుటలుగల పుస్తకం వెల రు 8 లు.

—బంకా చిన్నరామప్ప.

# సోషలిస్టు వాస్తవికత అంటే ఏమిటి?

(గతసంచిక తరువాయి)

మన సాహిత్యం ఇంకా బాల్య దశలో వుంది మహా కవులు దిన దినమూ ఉద్భవించడం, ఈ విషయం మనం మరచి పోకూడదు

సోవియట్ సాహిత్యంలో అధిపత్యం వహిస్తున్నధోరణి సోషలిస్టు వాస్తవికత ఎందుకు? ఎందుకంటే, హర్మిట్స్టు-చెనిన్లను అవగాహనలో, ఏ కళ దార్శనిక సత్యానికి అత్యంత సన్నిహితంగా ఉంటుందో, భూతకాలపద్ధతులతో పోరాడటంలో జీవితం యే దశలో వలువనించేది ఏ కళ అంతో ఇంతో వ్యక్తం చేయగలదో, అదే నిజమైన వాస్తవికత. మనకాలంలో నిజమైన వాస్తవికత ఎందుకు సోషలిస్టు వాస్తవికతయింది? ఎందుకంటే, పునర్నిర్మాణం విజయం పొందిన సోషలిజంయొక్క దేశం గనుక, మన యుగంలోని మౌలిక ధోరణులదృష్ట్యా జీవితాన్ని సత్య సమ్మతంగా చిత్రించే సమకాలిక కళాకారుడు యీ జీవితాన్ని సోషలిజంయొక్క స్థానరాల నుండి చిత్రిస్తారు గనుక.

కొన్నిప్రక్రియలనూ, ధోరణులనూ, రూపాలనూ, స్వభావాలనూ శైలులనూ పద్ధతులనూ సోషలిస్టు వాస్తవికత శ్రేష్ఠమైనవని కీర్తిందట. సోషలిస్టు వాస్తవికత లో శక్తివంతమైన వాస్తవికత వుంది అందులో పురాణ కవిత్వం, భావగీతాలు, నాటకం, విషాదాంతం, సుఖాంతం, వ్యంగ్యం, హాస్యం, పెద్ద నవలలు, చిన్న వ్యాసాలు గేయాలు చతురోక్తులు, మన సత్య నవలలు, పాహనగాథలు, ఉద్రిక్త విప్లవవర్ణన, శత్రువుయొక్క అన్ని ముసుగులనూ నిర్దాక్షిణ్యంగా చీల్చివేయడం, ప్రచండ విప్లవోత్తేజం నస్థస్థితుత్తంతో పరిశీలించడం ఉద్దేశాల పోరాటం, ఉల్లాసపూరితమైన నవ్వులు, కుద్ద లాకికమైన సద్గుణాలు తత్వం హద్దులులేని ఊహాలోక విహారం వున్నాయి.

## కావ్యవస్తువు

కావ్యవస్తువు విషయంలో కూడా సోషలిస్టు వాస్తవికత నియమాలు విధించదు. కొత్త అంశాన్నీ, సోషలిస్టు అంశాన్నీ చిత్రించాలని సోషలిస్టు వాస్తవికత కోరుకుంటుంది. ఎందుకంటే, ప్రజల నిత్యజీవితంలో సోషలిజంయొక్క సత్యాన్ని అది అవరణ రూపంలో వ్యక్తం చేస్తాయి. కాని, మానవ జీవితంలోని పైనిత్యమంతటినీ, మానవజాతియొక్క చరిత్రాత్మక అనుభవాన్నీ, మానవ మానవునికి సంబంధించిన అన్ని సమస్యలనూ, చిత్రించాలని సోషలిస్టు వాస్తవికత ఉద్దేశం.

కార్మికవర్గంయొక్క అంతర్జాతీయ పోరాటం, కమ్యూనిస్టు వ్యవస్థ కొరకు పోరాడే కార్మిక వర్గ పార్టీ, పెట్టుబడిదారీ విధానపు క్షీణదశ, పోరాటం, అంతం, కోటానుకోట్ల రైతులూ, మధ్యతరగతి ప్రజలూ, సోషలిస్టు ఎద్దతులలో పునర్నిర్మాణం కావడం, జాతీయ పీడన నుండి ప్రజలు విముక్తి కావడం, మానవ సోషలిస్టు క్రమ పెట్టుబడిదారీ కృంబలాలలో బానిస క్రమ, దోపిడీని అలంకరించే చిల్లరమనుగుల నన్నిటినీ చించివేయడం, వ్యక్తి తత్వం మరం జాతీయ అదిక్యం మొదలైన భావాలను అరికించి, సోషలిజం యొక్క స్వాతంత్ర్య భావాలను ప్రచారం చేయడం అంతర్యుద్ధం, సామ్రాజ్యవాదయుద్ధం విప్లవ తరాల అవిచ్ఛేద్యత, నూతన సోషలిస్టు వ్యక్తిత్వపు అవతరణ సమిష్టతత్వ అవతరణ. గతదినే యుగాల ప్రచండ ప్రశస్త్యమాలు, కాష్ట విజయాలు, పరిశోధన, ప్రేమ, జననం, మరణం- సోషలిజానికి పెట్టుబడిదారీ విధానానికి జరుగుతున్న చరిత్రాత్మక యుద్ధంలో కోటానుకోట్ల జనజీవితంలోనూ, పోరాటంలోనూ వున్నవైనిత్యమంతా సోషలిస్టు వాస్తవికతకు 'కావ్యవస్తువు' కావాలి. "కావ్యవస్తు" పొరుగున్నది.

ఈ మహా ప్రవాహంలో "పరిశుద్ధ" రూపంలోనూ, ఆదర్శరూపంలోనూ కాక, లోపాలతో, అంతర్ వైరుధ్యాలతో, శత్రు పోరాటాల పోరాటాలను యెదుర్కొంటూ, తమ కళలో అంతో యింతో గతకాలపు చిహ్నాలను కలిగి వుంటూ, అంతకంతకూ గంభీరమూ, విస్తృతమూ అవుతున్న మీ మహా ప్రవాహంలో నిజమైన విప్లవకారులలోనూ, నిజమైన కళాకారుల లోనూ అత్యధిక భాగం, మహనీయుడు గోర్కీ, నాయకత్వాన కృషి చేస్తూ సృష్టిస్తూ వున్నారు.

("సోషలిస్టు వాస్తవికత" 1932)

సోషలిస్టు వాస్తవికత అంటే సృజనాత్మక కళయొక్క పరిదినీ, సృజనాత్మక రూపాల వైవిధ్యాన్నీ కుంచించే నియమావళి కాదు. సోషలిస్టు వాస్తవికత నూతన సోషలిస్టు సంబంధాలకూ, విప్లవ సిద్ధాంతానికీ, సహజమైన వ్యక్తీకరణ. అందుకనే అది కళాకారునికి నూతన పరిశోధనలు చేయడానికి అనుమానమైన అవకాశాలు యిస్తుంది కావ్యవస్తువులో అపూర్వమైన విస్తృతిని కలిగిస్తుంది. అత్యంత భిన్నభిన్నరూపాలనూ, ఎత్రియలనూ, శైలులనూ, కళాసాధనాలనూ అభివృద్ధి చేస్తుంది. సోషలిస్టు వాస్తవికతకు ప్రధానంగా వుండవలసింది యేమంటే, విప్లవాత్మకంగా అభివృద్ధి చెందుతున్న జీవితం యొక్క చారిత్రిక విశిష్ట రూపాన్ని సత్య సమ్మతంగా చిత్రించడం, అనగా, శ్రామిక ప్రజలను సోషలిస్టు పద్ధతిలో సైద్ధాంతికంగా తీర్చి దిద్దడం.

సోషలిస్టు వాస్తవికతయొక్క యీ అంశాలు మనవర్తమాన సోవియట్ సాహిత్యంలో అంతకంతకూ యెక్కువగా కనబడుతున్నాయి. మన సాహిత్యానికి, సమకాలిక బూర్జువా సాహిత్యానికి మధ్యవున్న భేదమేగాక, మన సాహిత్యానికి గతించిన సర్వసాహిత్యానికి మధ్యవున్న భేదంకూడా యీ అంశాలే గతంలోని అత్యుత్తమ అద్భుదయ రచయితలు కూడా వర్గజాత్యమైన తృప్తిగల కలిగి వున్నందున జీవితంయొక్క విప్లవాత్మక అభివృద్ధినీ చూడలేకపోయినారు. అందువల్ల సంపూర్ణ సత్యం చెప్పలేకపోయినారు, విప్లవ సిద్ధాంత అయుధదారులైన మన దేశంలో సోషలిజం నిర్మించడంలో కలిగిన అనుభవంతో యీ సత్యాన్ని నునంపన్నమైన సోషలిస్టు వాస్తవికతలో వ్యాపించి, తన వ్యక్తిత్వం నుండి విశదీయరావిదిగా వుండేటంతగా రచయిత జీవితా